RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

దిన పత్రిక

**నాయకత్వం..!**

రాని అవకాశాల కోసం చూడడం
**దురాశతత్వం,**
ఉన్న అవకాశాలను వదిలేసుకోవడం
**అలసత్వం,**
లేని అవకాశాలను సృష్టించుకోవడం
**నాయకత్వం...!**

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 193
ఆదివారం, జూన్ 28, 2026, పేజీలు - 4 వెల : 2/-

### ప్రధాని మోదీ సీషెల్స్ పర్యటన..

# విక్టోరియాలో ఘన స్వాగతం..

**న్యూఢిల్లీ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ వెళ్లారు. శనివారం సాయంత్రం సీషెల్స్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు.. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులోని జనం మోదీ, మోదీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో తనకు లభించిన ఘన స్వాగతంపై ప్రధాని మోదీ ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు.ఆ పోస్టులో.. 'అద్భుతమైన సాంస్కృతిక అనుబంధం. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో లభించిన స్వాగతంలో కచ్ డ్యాన్స్ కూడా భాగమైంది.





### ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని

# అమలు చేస్తాం

### : మంత్రి పొన్నం



**హైదరాబాద్, జూన్ 27:** తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తా మని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈరోజు(శనివారం) ఉదయం మీడియాతో మాట్లా డుతూ... 32 డిమాండ్లలో 29 పరిష్కారానికి చర్యలు పూర్తి అయాయ్యయన్నారు. 11 శా తం పీఆర్సీ జులై జీతాల నుంచే అమలు చేయ నున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్ని కలను త్వరలో నిర్వహిస్తామన్నారు. విలీన కమిటీలో కార్మిక ప్రతినిధులకు చోటు కల్పి స్తా మని చెప్పారు.గుర్తింపు సంఘం మంత్రి తెలిపారు.

### హెలెన్ కెల్లర్ స్ఫూర్తితో దివ్యాంగులు

# ముందుకు సాగాలి

### : మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూన్ 27:** దివ్యాంగుల కోసం రాష్ట్రంలోని 14 నైబర్‌హుడ్ సెంటర్లకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ-ఆటోల పంపిణీని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ-ఆటోలను పంపిణీ చేయ డం శుభపరిణామమని మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు జీవితాన్ని సవాల్‌గా స్వీకరిస్తే అసాధారణ విజయాలను సాధించగలరని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి



సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వారి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'వైకల్యం అనేది కేవలం శారీరక లోపమే. మానవత్వంలేని వారే అసలైన దివ్యాంగులు. ఇతరులను అవమానించే అహంకారం కూడా ఒక రకమైన వైకల్యమే. పుట్టుకతో వచ్చిన లోపాలను తల్లిదండ్రుల ప్రోత్సాహం, సరైన శిక్షణ, సమాజం సహకారంతో అధిగమించవచ్చు. చూపు, వినికిడి లేకపోయినా హెలెన్ కెల్లర్ ప్రపం చానికి స్ఫూర్తిగా నిలిచారు' అని అన్నారు దివ్యాంగులను చీదరించకుండా వారికి అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తారు. బ్రెయిలీ వంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అనేక మంది దివ్యాంగులు తమ లక్ష్యాలను చేరుకుంటున్నారు. తల్లిదండ్రులపై ఉన్న ఆర్థిక, రవాణా భారాన్ని తగ్గించడానికే ఈ-ఆటోల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాం' అని సీతక్క చెప్పారు. ఈ సందర్భంగా ఐటీసీఎల్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### నీళ్ల మంత్రి ఉత్తమ్‌ను కూడా బయట కూర్చోబెట్టేంత

# సీక్రెట్ ఏముంది..?

### : హరీశ్ రావు


**హైదరాబాద్, జూన్ 27:** తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చర్చల వివరాలు ప్రజల ముందు పెట్టాలని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ముగ్గురు సీఎంల మీటింగ్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డిని బయట కూర్చోబెట్టారు. తెలంగాణ నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కూడా బయట కూర్చోబెట్టే అంత సీక్రెట్ ఏముంది దాంట్లో.. మన తెలంగాణ ఇంజినీర్లు, మన ఈఎన్సీని కూడా లోపలికి ఎందుకు రానివ్వలే అని ప్రశ్నించారు.మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జరిగిన చర్చల వివరాలు ప్రజల ముందు పెట్టాలని హరీశ్ రావు డిమాండ్



చేశారు. ఇంజినీర్లను, నీళ్ల మంత్రిని బయటపెట్టి మీ ముగ్గురు సీక్రెట్‌గా గంట సేపు ఏం మాట్లాడుకున్నరో ఆ వివరాలేంటో తెలంగాణకు జరిగే ప్రయోజనం ఏంది..? తెలంగాణకు మన హక్కులు కాపాడేందుకు మీరు చేసిన కృషి ఏందో చెప్పాలని రాష్ట్ర అడుగుతున్నామన్నారు.

### టెట్ పేపర్ లీకేజీలో బీజేపీపై

## ప్రతిపక్షాలు ఫైర్



**న్యూఢిల్లీ :** దేశంలో లీక్ చేయడానికి ఇంకా ఏవైనా పరీక్షలు మిగిలున్నాయా అంటూ బీజేపీ ప్రభుత్వంపై ప్రతి పక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దేశంలో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే నీట్ పేపర్ లీకేజీ దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించగా, ఇప్పుడు మహారాష్ట్రలో టెట్ పరీక్ష పేపర్ లీకవ్వడం కలకలం సృష్టిస్తోంది. వీటిలో నీట్ జాతీ యస్థాయి పరీక్ష కాగా, మహారాష్ట్ర టెట్ రాష్ట్ర స్థాయి పరీక్ష. ఇటు దేశంలో బీజేపీ ఆధ ర్వ్యంలోని ఎన్‌డీయే, అటు మహారాష్ట్రలో బీజేపీ ఆధ్వర్యంలోని మహాయుతి ప్రభుత్వాలే విశేషం.

# కేంద్ర కేబినెట్ విస్తరణ..

### తెలంగాణ నుంచి ఆ ఇద్దరిలో ఒకరికి ఛాన్స్..?

**హైదరాబాద్, జూన్ 27:** త్వరలో జరగబోయే కేంద్ర మంత్రివర్గ విస్తరణపై తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర క్యాబినెట్‌లో మరొకరికి అవకాశం కల్పిస్తారా..? లేక ప్రస్తుతం ఉన్న ఇద్దరికే పరిమితం చేస్తారా? అన్న ఉత్కంఠ నెలకొంది. ఈ రేసులో ఈటల రాజేందర్, డి.కె.అరుణ, ధర్మపురి అర్వింద్, జి.నగేశ్ ముందువరసలో ఉండగా..సామాజిక సమీకరణాలు, రాజకీయ సమీకరణాల ఆధారంగా అధిష్ఠానం ఎవరిని ఎంపిక చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.తెలంగాణలో అధికారంలోకి రావాలనే బలమైన సంకల్పంతో ఉన్న బీజేపీ జాతీయ నాయకత్వం.. రానున్న రోజుల్లో రాష్ట్రంపై మరింత పట్టు సాధించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఈ నేపథ్యంలోనే త్వరలో జరగనున్న కేంద్ర మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులపై భాజపా రాష్ట్ర శాఖ వర్గాల్లో విస్తృతంగా చర్చ సాగు తోంది. తెలంగాణ నుంచి ఇప్పటికే ఇద్దరు కేంద్ర మంత్రు లుగా ప్రాతినిధ్యం వహిస్తుండగా.. ఈ విస్తరణలో రాష్ట్రం నుంచి మరొకరికి



అవకాశం లభిస్తుందా..? లేదా ఉన్న ఇద్దరికే పరిమితం చేస్తారా..? లేక ఏవైనా ఊహించని మార్పులు ఉంటాయా..? అన్న అంశంపై కమలదళంలో ఉత్కంఠ నెలకొంది. కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కించుకుని తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి రాష్ట్రానికి చెందిన పలు వురు ఎంపీలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.ప్రస్తుతం తెల ంగాణ నుంచి బీజేపీకి ఎనిమిది మంది లోక్‌సభ సభ్యులు ప్రా తినిధ్యం వహిస్తుండగా.. సీనియర్ నేత డాక్టర్ కె. లక్ష్మణ్ ఉత్తర్‌ప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్నారు. ప్రస్తుత మోదీ మంత్రివర్గంలో సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్‌రెడ్డి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తి స్తు న్నారు. కాగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో జెండా పాతాలని గట్టిగా బీజేపీ ప్రయత్నిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక తర్వాత అత్యధిక రాజకీయ అవకాశాలు, అను కూలత ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని బీజేపీ జాతీయ నాయకత్వం బలంగా నమ్ముతోంది. అందుకే జాతీయ నేతలు, కేంద్ర మంత్రులు తరచూ రాష్ట్రంలో పర్యటిస్తూ క్యాడర్‌లో జోష్ నింపుతున్నారు.రాష్ట్రంలో పార్టీ సీనియర్ నేతల మధ్య ఉన్న అంతర్గత విభేదాలపైనా అధిష్ఠానం కొంతకాలంగా ప్రత్యేక నిఘా పెట్టింది. ఈ తరుణంలో కేంద్ర మంత్రివర్గ విస్తరణను ఒక అస్త్రంగా వాడుకుని.. అసంతృప్తులను బుజ్జగించటంతో పాటు, గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం పేర్కొంటున్నాయి.



### ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు..

## యుద్ధమేఘాలు

పశ్చిమాసియాలో మళ్లీ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇరాన్-అమెరికా శాంతి ఒప్పందంపై యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. స్విట్జర్లాండ్ వేదికగా ఇరు దేశాలు చేసుకున్న శాంతి ఒప్పందానికి పరస్పర దాడులతో బీటలు వారాయి. హర్మూజ్ జల సంధిలో ప్రయా ణిస్తున్న వాణిజ్య నౌకలపై శుక్రవారం ఇరాన్‌పై డ్రోన్లతో దాడి చేసింది. దీంతో అమెరికా ప్రతీకార దాడులు చేపట్టింది.ఇరాన్‌కు చెందిన క్షిపణి, డ్రోన్ నిల్వ కేంద్రాలు, తీర ప్రాంత రాడార్ కేంద్రాలపై దాడి చేశామని యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) స్పష్టం చేసింది.

# నేనే అందరి కంటే పెద్ద జెన్ జీ..

### : చంద్రబాబు

**అమరావతి :** ఇటీవలి కాలంలో బాగా వినపడుతున్న జెన్ జీ మాటపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. తానే అందరి కంటే పెద్ద జెన్ జీ అని.. తనకంటే ఇన్నోవేటివ్‌గా ఆలోచించేవారు లేరని చంద్రబాబు అన్నారు. మార్కాపురం పర్యటన సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన చంద్రబాబు.. ఇన్నోవేటివ్ ఆలోచనలతో ముందుకొచ్చే జెన్ జీ లకు బంగారు భవిష్యత్తుకు మార్గం చూపిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. జెన్ జీ అంతా క్వాంటం, ఏఐ గురించి నేర్చుకోవాలని సూచించారు.

జెన్ జీ.. ఈ మధ్యకాలంలో బాగా వినిపిస్తున్న మాట. మరీ ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ పుట్టుకొచ్చిన తర్వాత జెన్ జీ గురించి పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఏపీలోని జెన్ జీ తరానికి సీఎం చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేశారు. తానే అందరికంటే పెద్ద జెన్ జీ అని చెప్పిన చంద్రబాబు.. అందరూ ఏఐ టెక్నాలజీ నేర్చుకుని ఇన్నోవేటివ్‌గా ఆలోచిస్తే వారి బంగారు భవిష్యత్తుకు దారి చూపిస్తానని అన్నారు. మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా కిష్టంశెట్టిపల్లిలో చంద్రబాబు పర్యటించారు. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు.. మార్కాపురం జిల్లాను ఏర్పాటుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. "యువత ఎక్కువగా ఉండే దేశం భారతదేశం. నేనెప్పుడూ యువతరం



గురించే ఆలోచిస్తా. ఇప్పుడు జెన్ జీ అంటున్నారు. నేనే అందరికంటే పెద్ద జెన్ జీ. ఎప్పుడు ఇన్నోవేటివ్‌గా ఆలోచిస్తా. 40 ఏళ్ల తర్వాత ఏం జరుగుతుందనేదీ ఇప్పుడే ఆలోచిస్తా. 30 ఏళ్ల కిందట హైదరాబాద్‌కు ఐటీ తెచ్చా. అప్పుడు ఎవరికీ అర్థం కాలేదు. నన్ను ఎగతాళి చేశారు. ఈ రోజు ఆ ఐటీ అందరికీ ఆదాయాన్ని పెంచే మార్గం చూపించింది. ఇప్పుడు ఏఐ, క్వాంటం వ్యాలీ, డేటా సెంటర్లు వస్తున్నాయి, జెన్ జీ పిల్లలకు విజ్ఞప్తి చేస్తున్నా. అందరికంటే పెద్ద జెన్ జీ నేనే. నా కంటే ఇన్నోవేటివ్‌గా ఆలోచించేవారు ఉండరు. మీరు ముందుకొచ్చి ఏఐ, క్వాంటం నేర్చుకోండి. ఇన్నోవేటివ్‌గా ముందుకెళ్లేది నేర్చుకుంటే ఉపాధి కాదు బంగారు భవిష్యత్తుకు దారి చూపిస్తా."
అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీతో మృత్యువు అంచున ఉన్న యువతికి పునర్జన్మ!

**- చందానగర్ మెడికవర్ హాస్పిటల్ వైద్యుల అద్భుత శస్త్రచికిత్స**





**రామచంద్రపురం, జూన్ 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** గర్భాశయం వెలుపల పిండం పెరగడం (ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ) వల్ల ఫెలోపియన్ ట్యూబ్ పగిలి, అంతర్గత రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 34 ఏళ్ల యువతికి చందానగర్ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు.కొన్ని రోజులుగా నెలసరి ఆలస్యం కావడం, తీవ్రమైన కడుపు నొప్పి, నీరసంతో బాధపడుతున్న ఆ యువతిని కుటుంబ సభ్యులు అత్యవసరంగా మెడికవర్ హాస్పిటల్‌కు తరలించారు. ఆసుపత్రికి వచ్చే సమయానికి ఆమె రక్తపోటు 70/40 ఎం ఎం హెచ్ జి కి పడిపోగా, గుండె స్పందన నిమిషానికి 160కి చేరింది. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు వెంటనే ఆమెను ఐసీయూలో చేర్చి వెంటిలేటర్ సాయం అందించారు.

**వైద్యుల సమర్థత:**
అల్ట్రాసౌండ్ పరీక్షల్లో ఆమెకు ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ వల్ల ఫెలోపియన్ ట్యూబ్ పగిలి, పొత్తికడుపులో సుమారు 2 లీటర్ల రక్తం పేరుకుపోయినట్లు గుర్తించారు. వెంటనే స్పందించిన సీనియర్ గైనకాలజిస్ట్ డా. భావ్య నేతృత్వంలోని వైద్య బృందం అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి, పగిలిన ఫెలోపియన్ ట్యూబ్‌ను తొలగించి రక్తస్రావాన్ని అదుపులోకి తెచ్చారు. క్రిటికల్ కేర్ విభాగం అధిపతి డా. రాజు పర్యవేక్షణలో ఐసీయూలో అందిన మెరుగైన చికిత్సతో రోగి ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ప్రస్తుతం ఆమె పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు.


**వైద్యుల సూచన:**
ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ ప్రాణాంతకమని, నెలసరి ఆలస్యం కావడం, తీవ్రమైన కడుపు నొప్పి, అకస్మాత్తుగా కళ్లు తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. సకాలంలో సరైన చికిత్స అందడం వల్లే యువతి ప్రాణాలను కాపాడగలిగామని వారు తెలిపారు.


# కంటైనర్ లారీ ఢీకొని మహిళ మృతి



**చేగుంట జూన్ 27 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం చెందిది పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం చేగుంట గ్రామానికి చెందిన కర్రే మంజుల (35 )వృత్తి కూలి పని మధ్యాహ్న సమయంలో చేగుంట గ్రామ శివారులో తన పొలం వద్దకు వెళ్ళుటకు ఎన్ హెచ్ 44 రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి నిజాంబాద్ వైపు వెళుతున్న కంటైనర్ లారీ ఢీకొనగా మంజుల అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు

# నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






**అమీన్‌పూర్, జూన్ 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో భక్తుల మనోభీష్టాలకు అనుగుణంగా నూతన దేవాలయాల నిర్మాణాలకు తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం బీరంగూడ డివిజన్ పరిధిలోని మారుతి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో విగ్రహ మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గణపతిని దర్శించుకున్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, దైవచింతన మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని, భక్తి భావం సమాజంలో మంచి మార్పుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఆధ్యాత్మిక శోభను పెంపొందించేందుకు ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్థానిక మాజీ కోఆప్షన్ మెంబర్ యూనిస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాటా సునీత, జగదీష్,ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీ వాసులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వెదిరి టౌన్‌షిప్ లో వైభవంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



**అమీన్‌పూర్, జూన్ 27: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని వెదిరి టౌన్‌షిప్‌లో కొలువై ఉన్న శ్రీ హరిహర సహిత వాంఛిత గణపతి దేవాలయంలో, ఈరోజు శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఇప్పటికే భక్తుల పూజలందుకుంటున్న వినాయకుని ఆలయ ప్రాంగణంలో, నూతనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో ఆలయం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా కమిషనర్ నెంబర్ శశికళ యాదవ రెడ్డి మరియు స్థానిక మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ కమిటీ హర్షం
ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు




మాట్లాడుతూ, "గణపతి స్వామివారి ఆలయంలో ఇప్పుడు ఆంజనేయ స్వామి విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించుకోవడం మాకెంతో ఆనందంగా ఉంది. స్థానిక అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుండే మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి గారికి, అలాగే మహిళా కమిషనర్ నెంబర్ శశికళ యాదవ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.దాతల సేవానిరతివిగ్రహదాతలు శ్రీమతి పడిదం కవిత మరియు శ్రీ పడిదం మహేందర్ రెడ్డి దంపతుల సేవలను ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కొనియాడారు. "స్వామివారి విగ్రహాన్ని అందించడం ద్వారా వారు భక్తుల చిరకాల కోరికను తీర్చారు" అని వారు పేర్కొన్నారు.అతిథుల ప్రసంగాలు:శశికళ యాదవ రెడ్డి (మహిళా కమిషనర్ నెంబర్): "గణపతి ఆలయంలో ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ జరగడం శుభసూచకం. ఈ ప్రాంత ప్రజలకు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను." పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి (మాజీ కౌన్సిలర్): "వెదిరి టౌన్‌షిప్‌లో ఉన్న ఈ ఆలయం భక్తులకు కొంగుబంగారంగా మారింది. ఆంజనేయ స్వామి ప్రతిష్ఠాపనతో ఈ ప్రాంతం మరింత ఆధ్యాత్మిక శక్తిని పుంజుకుంది. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామిని వేడుకున్నాను." పడిదం కవిత – శ్రీ మహేందర్ రెడ్డి (విగ్రహ దాతలు): "విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగస్వాములమై స్వామివారిని ప్రతిష్ఠించడం మాకెంతో సంతోషంగా ఉంది. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# మారుతి నగర్ లో వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన

**- అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అమీన్‌పూర్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ కుటుంబ సభ్యుల**





**అమీన్‌పూర్, జూన్ 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
బీరంగూడ డివిజన్ పరిధిలోని మారుతి నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో శనివారం విగ్రహ ప్రతిష్టాపన మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నందారం నరసింహ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు భక్తుల కోసం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 1,300 నుంచి 1,500 మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ, కాలనీల అభివృద్ధికి నా వంతు కృషి:
ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, "మారుతి నగర్‌లో కొలువుదీరిన లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంలో మా కుటుంబం ఎప్పుడూ ముందుంటుంది" అని పేర్కొన్నారు. అలాగే, బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని, స్థానిక సమస్యల పరిష్కారానికి, కాలనీల మౌలిక వసతుల కల్పనకు మన స్థానిక ఎమ్మెల్యే గారి సహకారం కూడా మెండుగా ఉందని, వారి నాయకత్వంలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఆయన హామీ ఇచ్చారు.అభినందించిన ఆలయ కమిటీ:అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. "నరసింహ గౌడ్ గారి కుటుంబం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయం. వారి కుటుంబంపై ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాము" అని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు, మారుతి నగర్ కాలనీ వాసులు, ప్రజా ప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు బోధన సామర్థ్యం, ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూకి వెళ్లాలి



**హనుమకొండ చౌరస్తా :** విద్యార్థులు బోధన సామర్థ్యం, ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూకి వెళ్లాలని కేయూ ఓఎస్డీ ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి (ాూణ ఎవఅన్ఞ్తీఖఎఱతీవసఎఎ ) అన్నారు. కేయూ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో రెజోనెన్స్?? ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్??లో జూనియర్ లెక్చరర్ల నియామక డ్రైవ్‌ను సెమినార్ హాల్‌లో నిర్వహించారు.దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థలలో ఒకటైన రాజస్థాన్‌లోని కోటకు చెందిన రెజోనెన్స్?? ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్స్?? ఆధ్వర్యంలో జూనియర్ లెక్చరర్ల నియామక (క్యాంపస్ డ్రైవ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో మ్యాథమెటిక్స్???, ఫిజిక్స్???, కెమిస్ట్రీ విభాగాలకు చెందిన మొత్తం 60 మంది ఫైనలియర్ విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత నిర్వహించిన రాత పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు డెమో తరగతులు నిర్వహించి వారి బోధనా నైపుణ్యాలను పరిశీలించారు.అనంతరం సంస్థ హెచ్‌ఆర్ ప్రతినిధులు తుది ఇంటర్వ్యూలు నిర్వహించి మొత్తం 32 మంది విద్యార్థులను జూనియర్ లెక్చరర్లుగా ఎంపిక చేశారు. వీరికి నెలకు రూ.30 వేలు ఇస్తామని సంస్థ తెలంగాణ ఇన్‌చార్జి మధుసూదన్‌రెడ్డి ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేయూ ఓఎస్డీ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, బోధనా సామర్థ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మ్యాథమెటిక్స్??? విభాగం హెచ్‌వోడీ భార్గవిశర్మ, ఫిజిక్స్??? హెచ్‌వోడీ పద్మజ, రెజోనెన్స్?? సంస్థ హెచ్‌ఆర్ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గూటికి భానూరు కాంగ్రెస్ కీలక నేతలు: గులాబీ కండువా కప్పిన హరీష్ రావు





**పటాన్‌చెరు, జూన్ 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర రావు నాయకత్వం, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, కీలక నాయకులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. తాజాగా పటాన్‌చెరు నియోజకవర్గం, భానూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలోకి చేరిన వారిలో:భానూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు ప్రవళిక నరేందర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాగర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమ్మరి శివయ్యలతో పాటు పలువురు అనుచరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి హరీష్ రావు గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.నియోజకవర్గం బిఆర్ఎస్ అడ్డా: ఎమ్మెల్యేఈ కార్యక్రమంలో పాల్గొన్న పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, పటాన్‌చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను గమనించిన ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ లో చేరుతున్నారని పేర్కొన్నారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ కైవసం చేసుకోవడమే ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు.మళ్ళీ కెసిఆర్ పాలన రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. భానూరు గ్రామంలో పార్టీకి ఈ చేరికలు మరింత బలాన్ని చేకూరుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీధర్ చారి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎయిర్‌పోర్టుల్లో బార్ లైసెన్స్‌లకు ఎక్సైజ్ శాఖ గ్రీన్‌సిగ్నల్

**అమరావతి, జూన్ 27:** ఆంధ్రప్రదేశ్‌లోని ఎయిర్‌పోర్టుల్లో బార్ లైసెన్స్‌లకు ఎక్సైజ్ శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తిరుపతి ఎయిర్‌పోర్టు మినహా అన్ని ఎయిర్‌పోర్టులకు బార్ లైసెన్స్‌లు వర్తించనున్నాయి. అయితే, ఎయిర్‌పోర్టు ఆపరేటర్ సిఫారసు ఉంటేనే బార్ లైసెన్స్ మంజూరు అవుతుంది. బార్ లైసెన్స్ దరఖాస్తుకు 5 లక్షల రూపాయల నాన్ రిఫండబుల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణికుల రద్దీ 20 లక్షలకు పైగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వార్షిక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ 25 లక్షలు రూపాయలు ఉండనుంది.ప్రయాణికుల రద్దీ 20 లక్షలలోపు ఉన్న ఎయిర్‌పోర్టులకు వార్షిక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ 15 లక్షలు రూపాయలు ఉంటుంది. ఆ ట్యాక్స్‌ను ఒకేసారి లేదా 6 సమాన వాయిదాల్లో చెల్లించే అవకాశం ఉండనుంది. ఎయిర్‌పోర్టు బార్లను 24 గంటల




పాటు నిర్వహించుకునేందుకు అనుమతి ఉంటుంది. భద్రత, ఎయిర్‌పోర్టు ఆపరేషనల్ నిబంధనలకు లోబడి సేవలు ఉండనున్నాయి. బార్ లైసెన్స్ నిబంధనల్లో సవరణలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# రొట్టెల పండుగకు వచ్చి సముద్రంలో గల్లంతైన అన్నాచెల్లెళ్లు

**నెల్లూరు, జూన్ 27:** జిల్లాలోని తోటపల్లి గూడూరు మండలం కొత్తకోడూరు బీచ్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. సరదాగా కుటుంబ సభ్యులతో కలిసి బీచ్‌కు వెళ్లిన ఇద్దరు చిన్నారులు సముద్రంలో గల్లంతవడంతో తీవ్ర విషాదం నెలకొంది. గల్లంతైన వారిని 11ఏళ్ల మహమ్మద్ సోఫియాన్, 17 ఏళ్ల రుక్సానాగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తూరు జిల్లా సోమల మండలం కందుకూరుకు చెందిన మహమ్మద్ రఫి కుటుంబం నెల్లూరులో జరుగుతున్న రొట్టెల పండుగకు హాజరయ్యేందుకు వచ్చింది. పండుగ కార్యక్రమాల అనంతరం కుటుంబ సభ్యులంతా సరదాగా గడిపేందుకు బీచ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా మహమ్మద్ సోఫియాన్, రుక్సానా సముద్రంలోకి వెళ్లగా ఒక్కసారిగా అలల ఉద్ధృతి పెరగడంతో ఇద్దరూ గల్లంతయ్యారు. కుటుంబ సభ్యులు వారిని రక్షించేందుకు ప్రయత్నించినప్పటికీ



ఫలితం లేకపోయింది. కళ్లముందే పిల్లలు సముద్రంలో కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. గల్లంతైన ఇద్దరి ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అమరావతిలో అలజడి సృష్టించేందుకు వైసీపీ కుట్ర చేస్తోంది మంత్రి నాదెండ్ల

**అమరావతి, జూన్ 27:** అమరావతిలో అలజడి సృష్టించేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఇటీవల తమ పర్యటనలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని బట్టి ఆ పార్టీ నాయకుడు జగన్ రెడ్డికి అమరావతిపై ఎంత కక్ష ఉందో అర్థమవుతోందని తెలుస్తోందన్నారు. రైతులపై దండయాత్రలా వెళ్లి రాళ్ల దాడికి దిగడాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. అమరావతిపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదని, జగన్ రెడ్డి పాలన ఈ ప్రాంతంలో విధ్వంసంతో ప్రారంభమైందని విమర్శించారు. ఈ సందర్భంగా మం



త్రి నాదెండ్ల మాట్లాడుతూ.. 'రాష్ట్రానికి మూడు రాజధానులు అం టూ భూములు త్యాగం చేసిన రైతులను రోడ్డు మీదకు తెచ్చిందీ వైసీపీ ప్రభుత్వం. అమరా వతి ప్రాంతంలో రైతులు నిరసనలు తెలుపు తుంటే అప్రజాస్వామికంగా వ్యవహరించింది. మహిళా రైతులను తీవ్రంగా అవమానించారు. జగన్ మెప్పు కోసం కొందరు నాయకులు ఈ ప్రాంతాన్ని శ్మశానంతో పోల్చారు. మూడు రాజధానుల విధానాన్ని రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా తిరస్కరించారు. ఇప్పుడు జగన్ 'మావిగన్' అనే విచిత్రమైన రాజధాని గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అమరావతిలో చిన్నపాటి నిర్మాణం కూడా జరగలేదు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రానికి బలమైన రాజధానిగా అమరావతి ఉండాలనే ఉద్దేశంతో పనులను వేగవంతం చేశారు' అని అన్నారు.

# ఇది ముమ్మాటికీ అమరావతి రైతులపై రౌడీ మూకల దాడే హోం మంత్రి అనిత

**అమరావతి, జూన్ 27:** వైసీపీ నేతలను రాజధాని రైతులు అడ్డుకోవడంపై హోం మంత్రి అనిత స్పందించారు. వైసీపీ నేతలకు అమరావతిలో పర్యటించే నైతిక అర్హత లేదన్నారు. రైతులను పరామర్శించడానికి వెళ్లారా లేక రాజధానిలో రౌడీయిజం చేయటానికి వెళ్లారా అని ప్రశ్నించారు. 'మీరు వెళ్తే సమస్య వస్తుందని పోలీసులు ముందే చెప్పారు. మీరు వెళ్లిన పెనుమాకలో 90% రైతులు రాజధానికి భూములు ఇచ్చినవారే. రైతులపై రౌడీయిజం చేయడానికి గూండాలని వెంటబెట్టుకుని వెళ్లారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులే తప్పు చేసినట్టు ఇప్పుడు వైసీపీ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ నేతల వెంట వెళ్లినవారిలో ఎంతమంది రౌడీషీటర్‌లు ఉన్నారో డిపార్ట్మెంట్ దగ్గర మొత్తం సమాచారం ఉందన్నారు. వైసీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తామన్నారు. అమరావతి ప్రజల కలల రాజధాని ఈరోజు శరవే



గంగా ముందుకు వెళుతోందని అన్నారు. 2027 నాటికి అమరావతి పూర్తి కావాలని అందరం అహర్నిశలూ కష్టపడుతున్నామని హోం మంత్రి వెల్లడించారు. ఆనాడు అమరావతి రాజధాని అని ఒప్పుకొని తర్వాత మూడు రాజధానుల డ్రామాలాడారని విమర్శించారు. మరలా ఇప్పుడు మావిగాన్ అంటూ ఏ ముఖం పెట్టుకొని రాజధానిలో పర్యటిస్తారని ప్రశ్నించారు. అమరావతి పూర్తయితే తమకి మనుగడ కూడా ఉండదని వైసీపీ ఈ డ్రామాలు చేస్తోందని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ అమరావతి రైతులపై రౌడీ మూకలతో చేసిన దాడే అని అన్నారు. జరిగిన ఘటనపై అధికారులను అడిగి సమాచారం తెలుసుకున్నట్లు తెలిపారు. అమరావతి రైతులు కడుపు మంటతో ఉన్నారన్నారు.అమరావతి రైతులకు అండగా ఉన్నందుకు గతంలో చంద్రబాబుపై భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ దాడులు చేశారని.. కానీ మేము అలాంటి వాటిని ప్రోత్సహించడం లేదని అనిత అన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటుందని.. విచారణ కూడా చేస్తామన్నారు. వైసీపీ నేతలను అడ్డుకుంది అమరావతి రైతులేనని.. టీడీపీ కార్యకర్తలు కాదని స్పష్టం చేశారు. ఆనాడు టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన రౌడీలు, గూండాలు నేడు రాజధాని రైతులపై దాడికి వచ్చారన్నారు. వారందరి విజువల్స్ కూడా ఉన్నాయని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# 'రాజధాని ద్రోహి జగన్, గో బ్యాక్' అంటూ అమరావతి రైతుల నినాదాలు

**అమరావతి, జూన్ 27 :** అమరావతి ప్రాంతంలో వైసీపీ నేతల పర్యటన ఉద్రిక్తతకు దారి తీసింది. ఈరోజు(శనివారం) పెనుమాక సందర్శనకు వచ్చిన వైసీపీ నేతల బృందాన్ని ఉండవల్లి వద్ద రాజధాని రైతులు అడ్డుకు న్నారు. వాహనాలు ముందుకు వెళ్లకుండా రోడ్డు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'రాజధాని ద్రోహి జగన్, గో బ్యాక్' అంటూ రైతులు నినాదాలు చేశారు. వైసీపీ నేతలు ఏ మొహం పెట్టుకుని రాజ ధానికి వస్తారని ప్రశ్నించారు. మావిగన్ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి వైసీపీ నేతల పర్యటనకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు.అమరావతిని రాజధానిగా అంగీకరించిన తర్వాతే పర్యటించాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. రైతులను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రాజధాని రైతులు, వైసీపీ శ్రేణుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం ఇరువర్గాల




మధ్య రాళ్ల దాడులు జరిగాయి. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ గాయపడగా, ఆయనను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పోలీసులు భారీగా మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు

**వైసీపీ శ్రేణులే కోడిగుడ్లతో దాడి చేశాయి:** రాజధాని రైతులుఈ సందర్భంగా రాజధాని రైతులు మాట్లాడారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమపై వైసీపీ శ్రేణులే కోడిగుడ్లతో దాడి చేశాయని ఆరోపించారు. అలాగే వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉండవల్లి సెంటర్‌తో పాటు పెనుమాక, కృష్ణాయపాలెం ప్రాంతాల్లో కూడా రైతులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. అమరావతి రాజధాని అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని రైతన్నలు స్పష్టం చేశారు.మరోవైపు, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉన్నప్పటికీ, అమరావతి ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

# అవును పెనుకొండ మా జాగీరే

**పెనుకొండ(అనంతపురం):** 'అభివృద్ధి, సంక్షేమం విషయంలో పెనుకొండ మా జాగీరే. మా తాత, మా నాన్న, నేను పుట్టింది ఇక్కడే. ఇది నా జాగీరే' అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉష శ్రీచరణ్ తనపై లేనిపోని ఆరోపణలు చేశారని, 'పెనుకొండ నీ అబ్బ జాగీరా' అని బహిరంగ సభలో ప్రశ్నించారని అన్నారు. ఉష శ్రీచరణ్ వ్యాఖ్యలపై మంత్రి ఘాటుగా స్పందించారు. పెనుకొండలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వమని అన్నారు. అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు తట్టుకోలేక పోతున్నారని అన్నారు. పెనుకొండకు సేవచేసే భాగ్యాన్ని సీఎం చంద్రబాబు తనకు ఇచ్చారని, అభివృద్ధిలో తన తండ్రిబాటలో దూసుకుపోతున్నానని




అన్నారు. కాబట్టి పెనుకొండ తన జాగీరేనని అన్నారు. నియోజకవర్గంలోని సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు ఆమె చెక్కులు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నియోజకవర్గంలో 1306 మందికి రూ.13.45 కోట్లు సీఎం సహాయనిధి చెక్కులు ఇచ్చానని తెలిపారు. తాజాగా 121 మందికి రూ.1.15 కోట్లు మంజూరుకావడంతో లబ్ధిదారులకు చెక్కులు ఇచ్చానని వెల్లడించారు.


# అమరావతిలో ఉద్రిక్తత వైసీపీ నాయకులను అడ్డుకున్న రైతులు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి లో ఉద్రిక్తపరిస్థితులు నెలకొ న్నాయి. వైసీపీ నాయకులు శనివారం అమరా వతిలో పర్యటన ఖరారు చేసుకున్నారు. విష యం తెలుసుకున్న ఉండవల్లి రైతులు వైసీపీ నాయకులను అడ్డుకున్నారు. రాజధాని అమరావతిని గుర్తించని వైసీపీ నాయకులు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.మూడు రాజధానుల పేరిట ముప్పుతిప్పలు పెట్టిన వైసీపీకి అమరావతిలో పర్యటించే అర్హత లేదంటూ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో రైతులు వాగ్వాదానికి దిగారు. దీంతో ఒకరినొకరు తోసుకోవడంతో ఘర్షణ ఏర్పడింది. రాళ్లు



రువ్వుకోవడంతో కానిస్టేబుల్‌కు గాయాలయ్యాయి. రాజధానిగా అమరావతిని గుర్తించాకే పర్యటించాలని డిమాండ్ చేశారు. తుళ్లూరు డీఎస్పీ నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. పెనుమాక, కృష్ణయపాలం రైతులు సైతం వైసీపీకి వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ సర్వదర్శనానికి 18 గంటల సమయం



**అమరావతి :** తిరుమల లో భక్తుల రద్దీ కొనసాగుతుంది . వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండి ఆక్టోపస్ బిల్డింగ్ వరకు క్యూలైన్‌లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. శుక్రవారం 81,340 మంది భక్తులు దర్శించుకోగా 44,874 మంది తలనీలాలు సమర్పించారు.

భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల రూ.3.76 కోట్లు ఆదాయం వచ్చింద న్నారు. 4.42 లక్షల లడ్డూను విక్రయించా మని,3.31 లక్షల మంది అన్నప్రసాదం స్వీక రించారని తెలిపారు.

### ఏపీలో 85 వేల మంది అక్కాచెల్లెమ్మల జీవితాలతో చంద్రబాబు చెలగాటం వైఎస్ జగన్



గవర్నమెంట్ స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85 వేల మంది అక్కాచెల్లెమ్మల జీవితాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ విమర్శించారు. దాదాపు 20 ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు వీరిలో చాలా మంది ఉన్నారని, ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో తన పార్టీవారి పొట్టలు నింపుతూ అక్కచెల్లెమ్మలను మాత్రం రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయిపెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు.గతంలో మధ్యాహ్న భోజ నం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3 వేల వరకు పెంచామని జగన్ తెలిపారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వస్తే మరింత మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు..మని హామీ ఇచ్చారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..